దర్శకుడుగా శ్రీ కొండారెడ్డి

ఇప్పటివరకూ కెమారామాన్‌గా మాత్రమే వ్యవహరిస్తున్న శ్రీ బి. కొండారెడ్డి త్వరలోనే హిందీ పతాకంక్రింద తీయనున్న ఒక తెలుగు చిత్రానికి దర్శకత్వాన్ని నిర్వహించబోతున్నారని నమ్మకంగా తెలియవస్తోంది.

శ్రీ కొండారెడ్డి ప్రఖ్యాతదర్శకుడు శ్రీ బి. ఎన్. రెడ్డి, విజయా - వాహినీ స్టూడియోస్ అధిపతి శ్రీ బి. నాగిరెడ్డి గార్ల సోదరుడు.

ఒక కన్నడ చిత్రాన్ని ఆధారం చేసుకొని ఈ తెలుగు చిత్రాన్ని ఆయన మూలకథారూపంలో రూపొందించ దలచినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి శ్రీ బి. యస్. రెడ్డి పర్యవేక్షకులుగా వుంటారు.

పైగర్ రాముడు

"శభాష్ రాముడు" చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ సి. యస్. రావుగారు శ్రీ శ్రీనివాస ప్రొడక్షన్స్ ఆధ్వర్యాన "పైగర్ రాముడు" అనే తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు.

"అగ్గి రాముడు", "శభాష్ రాముడు", "బండి రాముడు" చిత్రాల్లో నాయకునిపాత్రను నిర్వహించిన శ్రీ యస్. టి. రామారావుగారే ఈ చిత్రంలోకూడా నాయకుడుగా నటిస్తారు. ఆయనతో పాటు రాజశ్రీ, రంగారావు, రేలంగి, యస్. వి. జగ్గారావుగార్లు నటిస్తున్నారు.

హేమారెడ్డి మల్లమ్మ

"హేమారెడ్డి మల్లమ్మ" అనే తెలుగు చిత్రానికి ఇంతకుముందు "అపూర్వ చింతామణి" చిత్రానికి దర్శకుడుగా వున్న శ్రీ యస్. జి. ఎల్ దర్శకత్వం వహించబోతున్నారు.

నిర్వరూపా పిక్చర్స్‌వారి తొలి సాంఘిక చిత్రానికి ఆగస్టు 15వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. జగపతివారి "అన్నపూర్ణ" చిత్రదర్శకుడైన శ్రీ మధుసూదనరావుగారే ఈ చిత్రానికికూడా దర్శకత్వం వహించుతున్నారు. ఈ చిత్రంలో జమున, జగ్గయ్య, దేవిక, కాంతారావు, చలం, సూర్యకాంతం, రమణారెడ్డిగార్లు నటిస్తున్నారు. రచన ఆరుద్ర, సంగీతం కోణి

పి. ఎ. పి. వారి తదుపరి చిత్రం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి కొత్త చిత్రానికి, ఇటీవలనే హిందీ స్టూడియోస్‌లో శ్రీ తాతినేని ప్రకాశరావుగారు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వంవహించబడుతున్న ఈచిత్రంలో నాగేశ్వరరావు, సుకుమారి, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం నటిస్తున్నారు. కథ, మాటలు శ్రీశ్రీ, పిఠాపురం.

త్వరలో విడుదల కాబోయే తెలుగుచిత్రాలు

హైద్రాబాద్ మూవీస్ వారు ఆంధ్ర రాజధానిలోని సారథి స్టూడియోలో నిర్మించిన "జల్సారాయుడు" చిత్రం ఈనెల తొమ్మిదవ తేదీన దాదాపు 20 కేంద్రాల్లో విడుదల కాబోతున్నది. శ్రీ కాపీ చాణక్య దర్శకత్వాన తయారైన ఈ చిత్రంలో జమున, జగ్గయ్య, కన్నాంబ, గుమ్మడి, ముక్కామల తదితరులు నటించారు.

* * *

అశ్వరాజ్ వారి "దీపావళి" కూడా ఈ నెలలోనే 20 కన్నా తేదీన అన్ని ప్రధాన కేంద్రాల్లోనూ విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. యస్. టి. రామారావు, సావిత్రి, రఘురామారావు, గుమ్మడి, కృష్ణకుమారి, కాంతారావు, యస్. వరలక్ష్మి మొదలు నాగలవారు నటించిన ఈ చిత్రానికి శ్రీ రజనీకాంత్ దర్శకత్వం వహించారు.

పొన్నలూరి బ్రదర్స్‌వారి 'కాడెద్దులు ఎకరంపేలు' కూడా ఈనెల 16 వతేదీన విడుదల అవుతుంది. ఈ చిత్రంలో యస్. టి. రామారావు, జానకి నటించారు.

* * *

ఈనెల 30 వ తేదీన యస్. వి. పిక్చర్స్‌వారి "మాంగల్యం" విడుదల కానున్నది. శోభనాద్రి, కాంతారావు, రాజశ్రీ, రామకృష్ణ నటిస్తున్నారు.

"కొరడా" చలన చిత్ర పక్ష పత్రిక

శ్రీ వి. రమణమూర్తిగారి సంపాదకత్వాన మద్రాసునుండి వెలువడుతున్న సినిమా పక్షపత్రిక మా కార్యాలయానికి అందింది.

ఈ పత్రిక యింతకు ముందు 1938 నుండి 1942 వరకూ మాసపత్రికగా వెలువడి ఆగిపోయింది. ఈ పత్రిక మరల నేటికి పునరుద్ధరించబడింది.

ప్రతి నెలా ఒకటి, పదిహేను తేదీల్లో వెలువడే ఈ పత్రిక వెల. 16 నయాపైసలు. అడ్రసు, 5 గాంధీ స్ట్రీట్, త్యాగరాయనగర్, మద్రాసు.

ఎ. వి. యమ్. చిత్రంలో బెంగాలీ నర్తకి భారతిరాయ్

ఎ. వి. యమ్ ఫిలింస్ వారు మద్రాసులో తీస్తున్న హిందీచిత్రంలో బెంగాలీ ప్రముఖ నర్తకి, సినీతార శ్రీమతి భారతిరాయ్ ఒక ప్రధాన పాత్రను నిర్వహించబోతున్నది. శ్రీ హృషికేశ ముఖర్జీ దర్శకత్వాన తయారవుతున్న ఈ చిత్రంలో సునీల్ దత్, ఆశాపరేఖ్ నాయక నాయికా పాత్రలను నిర్వహిస్తారు. సునీల్ దత్ బెర్లిన్‌లో శ్రీమతి భారతిరాయ్ నటిస్తుంది.

భారతిరాయ్ ఇంతకుముందు చాలా బెంగాలీ చిత్రాల్లో నటించింది. అయితే యిప్పుడు నిర్మాత శ్రీ సుబ్బప్పన్, దర్శకుడు హృషికేశ ముఖర్జీల ప్రోత్సాహంతోనే మొదటిసారిగా ఆమె హిందీ చిత్రంలో నటించబోతోంది.

నూరు చిత్రాలు తీసిన ఫిలింసంస్థ

సేలంలోని మోడరన్ థియేటర్స్ వారు ఇంతవరకు 99 చిత్రాలను నిర్మించారు. త్వరలోనే వందో చిత్రాన్ని పెద్ద ఎత్తున, పిలైతే వర్ణ చిత్రంగా తీయడానికి సన్నాహాలు జరుపుతున్నారు.

సేలం థియేటర్స్‌వారు శ్రీ టి. ఆర్. సుందరం గారి ఆధ్వర్యాన అనేక విజయవంతమైన తమిళ చిత్రాలను తీశారు. వారి మొదటి తమిళ చిత్రం "సతీ అహల్య".

మన భారత దేశంలో మంచి చిత్రాలవరకూ నిర్మించగలిగిన మొదటి ఫిలిం సంస్థ మోడరన్ థియేటర్స్‌వారే. మన దేశంలో మొట్టమొదటి వర్ణచిత్రం "అలీబాబా-40 దొంగలు" తీసిందికూడా ఈ సంస్థవారే.

లవకుశ

లలితా ఫిలిమ్స్‌వారు తెలుగు, తమిళ భాషల్లో నిర్మించుతున్న లవకుశ వర్ణ చిత్రం సగానికిపైగా పూర్తిఅయింది. శ్రీ సి. పుల్లయ్య దర్శకత్వం వహించుతున్న ఈ చిత్రంలో రామారావుగారు యస్. టి. రామారావు, సీతగా అంజలీదేవి నటిస్తున్నారు.

కొత్త సోవియట్ ఫిలించిత్రాలు

ప్రసిద్ధ వాగ్గేయకారునిపై చిత్రం

ప్రసిద్ధ వాగ్గేయకారుడు పెర్గోలీసీ (1891-1958) ను గూర్చి ఒక పూర్తి నిడివి వర్ణచిత్రం నిర్మించబడుతుంది. అనేక సంగీత చిత్రాలకు దర్శకత్వం వహించిన లిడియా టైగనోవా ఆధ్వర్యంక్రింద యిది తీయబడుతుంది.

1930 - 1950 వరకూ యీ వాగ్గేయకారుని జీవితం ప్రధానంగా యిందులో చూపబడుతుంది. ఈ చిత్రంలో "యుద్ధమూ, శాంతీ" "రోమియో జూలియట్" "సిండ్రెల్లా" "శిలాపుష్పం" గేయ, నృత్య నాటకాలలోని దృశ్యాలుంటాయి.

ఐసెన్‌స్టీన్ తీసిన "అలెగ్జాండర్ నెవ్‌స్కీ" "ఇవాన్ ది టెరిబుల్" చిత్రాలకు ప్రొఫెసర్ ఎలా కోద్యోగిపాత్ర ధరించారు. ఈ చిత్ర నిర్మాణంలో బ్రిటన్, అమెరికా, ఇటలీ, సోవియట్ కళాల ఫిలిమ్ వర్కర్లు పనిచేశారు.

చలనచిత్రంగా "ఒథెల్లో" నృత్యనాటకం

ప్రఖ్యాత సోవియట్ నర్తకుడు వక్తాంగ్ చబుకియానీ "ఒథెల్లో" నృత్యనాటకాన్ని చలనచిత్రంగా నిర్మించాడు. దీనికి జార్జియన్ వాగ్గేయకారుడు అలెగ్జీ మఫిరిరియానీ సంగీతం కూర్చాడు. చబుకియానీ ఈ చిత్రానికి దర్శకుడే కాకుండా అందులో నాయక పాత్రకూడా ధరించాడు.

నృత్య నాటకంగా "ఒథెల్లో" చాలా ప్రసిద్ధికెక్కింది. ఇది చబుకియానీకి 1958లో లెనిన్ బహుమతిని సంపాదించింది. నృత్య నాటకంలోని కొన్ని దృశ్యాలను మార్చి కొత్తవాటిని ప్రవేశపెట్టామనీ, సినిమా, నృత్య నాటక కళలను మేళవించి, మా తన కళా సృష్టి చేయ ప్రయత్నించామనీ యీ ఫిల్మ్ దర్శకుడు టాన్ విలేకరికి తెలియజేశాడు.

తైలవర్ణచిత్రంగా స్టాలిన్‌గ్రాడ్ సమర దృశ్యం

"స్టాలిన్‌గ్రాడ్‌లో జర్మన్ పాసిస్టు సేనల ఓటమి" అనే బ్రహ్మాండమైన తైలవర్ణ చిత్రానికి స్కెచ్‌లు సిద్ధమైనాయి. ప్రపంచంలోని అత్యంత పెద్ద చారిత్రక చిత్రాలలో యిదొకటి కానుంది. దీని పొడవు 120 మీటర్లు, ఎత్తు 16 మీటర్లు వుంటుంది. ఇందులోని బొమ్మలు మనుషుల సైజులోనే వుంటాయి.

జింబో నగర ప్రవేశంలో నటించిన చిత్ర

సంగీతం సమకూర్చారో యీ ఈ చిత్రంలో చూపబడుతుంది.

ఈ కళాకారులు చిద్దరూపులని కృషిచేస్తున్న దృశ్యాలుకూడా అందులో వుంటాయి. ప్రొకోఫీవ్ మిత్రుడూ ప్రముఖ వాగ్గేయకారుడూ అయిన దిమిత్రీ బొరిలవ్‌స్కీ, వాగ్గేయ కారిణి అయిన ప్రొకోఫీవ్ భార్య యీ చిత్ర నిర్మాణంలో తోడ్పడుతున్నారు.

"పక్షులిక్కడున్నాయి"

ఇటీవల లెనిన్ బహుమతి పొందిన ("మానవుని పాట్లు" చిత్రానికి) ప్రసిద్ధ ఫిల్మ్ డైరెక్టరూ, నటుడూ అయిన సెర్గీ బొండార్‌చుక్ "పక్షులిక్కడున్నాయి" అనే కొత్తచిత్రాన్ని నిర్మించనున్నారు.

ఇది సోవియట్ కమిస్టీ వ్యవసాయ కూలీల జీవితాన్ని గురించిన చిత్రం. యందులో కమిస్టీ క్షేత్ర అధ్యక్షుని పాత్ర దర్శకుడే ధరిస్తాడు. ఈ చిత్రంలో నాయకుడు వ్యవసాయ విద్య నభ్యసించి, మొదట్లో జర్నలిస్టుగా పని చేస్తాడు. తరవాత కమిస్టీ క్షేత్రంలో పనిచేయడానికి వెళ్లి, శాశ్వతంగా అక్కడేవుండి పోతాడు. కొంతమంది రైతులు యీ చిత్రంలో నటిస్తారు.

సెర్గీబండార్‌చుక్, రాబర్ట్ రోసెలినీ తీసిన "రోమ్‌లో ఒకరాత్రి" అనే చిత్రంలో ఒక సోవియట్ సైనికుడి పాత్రను నిర్వహించాడు. ఈ చిత్రం "ఒక సోవియట్ సైనికుడి కథ" అనే పేరుతో కూడా ప్రదర్శితమవుతోంది.

శ్రీ ఫిలిమ్స్‌వారి "అభిమానం" చిత్రంలో కృష్ణకుమారి

స్వీకారం

'చిన్నారిలోకం'

రచన శ్రీ ఎతి. ఉమా ప్రచురణలు పార్వతీపురం వెల రు 1.

* * *

'సంఘశక్తి'

(సాంఘిక నాటకం)

రచన, శ్రీ కె. సర్వింహులు, పోట్టు వెలిదండి, జగన్నాథపురం కొల్లుపాలెం మండలం జిల్లా వెల రు. 1-25 న. పై

* * *

'తోట పనీ - వ్యవసాయమూ'

రచన శ్రీ ద్వారంపూడి ప్రకాశరెడ్డి యం. యస్ డి జిల్లాపరిషత్తు హైస్కూల్, ఆరవల్లి (మ. గో. జిల్లా) వెల రు 1/-

* *

'మన రాజకీయాలు'

రచన - శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య - తెలుగు విద్యార్థి ప్రచురణలు- మచిలీపట్నం, వెల న పై 75/-

'అరుంధతి'

రచన, శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి- అ ద్యాత్మ ప్రచార సంఘం, రాజమండ్రి వెల 25/- న. పై

* * *

'మేలుకొలుపు - యేలికలకు'

రచన శ్రీ మూదిరాజు లక్ష్మీనరసింహారావు, ఖమ్మం. వెల 50 న పై

* * *

'పరిశ్రమ'

(మాసపత్రిక)

సంపాదకుడు శ్రీ మాచర్లఆగ్నాథం, వరంగల్, సంవత్సర చందా రు 10/-

* * *

'కర్షక ప్రబోధము' (కావ్యం)

రచన శ్రీ చలసాని లక్ష్మీనారాయణ వర్మ-బ్యాంకుపేట-కలపపాడులు పోస్టు వయా ఇందుపల్లి కృష్ణాజిల్లా వెల 50/- న. పై.

* * *

'ప్రసన్నాంజనేయం'

రచన. శ్రీ తిరువాయి రాఘవకవులు, కె. పాండురెడ్డి పేట, పెరవళ్ళూరు, మద్రాసు వెల రు 1/-

మూల పదార్థాలు :

9. తగరం

వ్రాసవుడి సాంఘిక పరిణామం రాతియుగం నుంచి ముందడుగు వెయ్యటానికి తోడ్పడినదిగా హరిశ్చంద్ర అని మనకు తెలుసు. మనుషులు మొదట ఉపయోగించిన లోహం, రంచు రంచు శుద్ధమైన లోహంకాదు, మిశ్రలోహం. రాగి మిశ్రమం తగరపు బరువు ఒక తగరం కలిపితే రంచు తయారవుతుంది.

రంచుద్వారా మానవులకు ఏడెనిమిదివేల ఏళ్ళుగా తగరంతో పరిచయం ఉన్నది. రంచుయుగంనాటి మనుషులు ఆమిశ్రలోహంతో పనిముట్లూ, కత్తులూ, ఈటెలూ, బాణాలూ, కవచాలూ, చెంబులూ, తప్పాలాలూ, అలంకరణ వస్తువులూ మొదలయినవన్నీ తయారు చేసేవారు.

ఆకాలపు మానవులు రంచుతోనే పద్ధతి ఎలా కనిపెట్టారో మనకు తెలియదు. ముడిరాగితో కలిసి ముడి తగరం కూడా వారికి దొరికిందేమో పురాతన్వస్తు పరిశీలకులు భూమిని తవ్వి ప్రాచీనులని నా పాలనకు కనుగొనేటప్పుడు వారికి ఎన్నో రంచు వస్తువులు దొరికాయి. ఈ వస్తువులలోని రంచు తో "మూలిక్యాలు" చాలా ఉంటాయి.

ఇనుము పరిశ్రమ వచ్చినాక రంచు బాత్తిగా వెనుకపడి పోలేదు. పాత్ర వస్తువులూ, నాణాలూ, విగ్రహాలూ, మువ్వలూ, గంటలూ, ఫిరంగులూ చెయ్యటానికి రంచు ఉపయోగపడింది "రంచు మోగినట్టు కనకంబు మ్రోగునా?" అన్నాడుపేమన. బాగా ఖంగుమని పలికే రంచాన్ని మనంరంచు కంఠం అంటాం.

నాగరికత పెరిగినకొద్దీ మానవుడు ఎన్నో వేల మిశ్రమ లోహాలయొక్క ఉపయోగాన్నికనిపెట్టాడు. ఈనాడు రంచులో ఎన్నో రకాలు, ప్రత్యేక ప్రయోజనాలుకలవి ఉన్నాయి మూల పదార్థాలలో లేని అనేక గుణాలు మిశ్రమ పదార్థానికి లభించటం జరగుతుంది.

తగరం ఆధారంతో తయారయే మిశ్రలోహాలు యిందులో మంచి ఉదాహరణ తగరం "సెత్తిని"లోహాలలో ఒకటి, రాగితగరంకన్నా అరింతలు గట్టిది. కాని ఈరెంటి కలయికతో ఏర్పడిన రంచు రాగికన్న కూడా కాలు గైదింతలు గట్టిగా వుంటుంది!

సెత్తిని లోహాలతో తయారైన మిశ్రలోహాలు ఒక్కొక్కప్పుడు చాలా గట్టిగా ఉంటాయి తగరమూ, సీసమూ కలిపితే వచ్చే మిశ్రలోహాన్ని "రంజెట్"లాగా వాడతారు. ఒక యంత్రంలో ఒక ఇనపముక్కకి అతికినట్లుగా తిరగకుండా ఉంటుందనుకుందాం. ఆ తిరగకుండా కాకిడుండే యంత్ర భాగం అరిగిపోకుండా ఉండగలదుకనుక ఈ మిశ్రలోహాన్ని కాపుతారు. ఈ మిశ్రలోహాన్ని "బాబిట్" అంటారు, ఇది ఇనపముక్కని స్వేచ్ఛగా తిరగనిస్తుంది.

తగరానికి ఇతర లోహాలను కరచుకుపోనిగుణం ఉన్నది. అందుకే మాట్లుపోసే కార్లు తగరం ఉపయోగిస్తారు తగరం, సీసం, అంటిమొనీ లోహాలతో తయారుచేసిన మిశ్రలోహాలు ఇంజనీరింగులో విరివిగా వాడుతారు

పుస్తకాలు అచ్చువేయటానికి ఉపయోగించే "టైపులు"లో తగరం కూడా కలిపి వాడుతారు. ఇవి కాకుండా తగరం ఉపయోగించి తయారయే వస్తువులు అనేకం ఉన్నవి. అందుకే మాట్లుపోసే కార్లు తగరం ఉపయోగిస్తారు తగరం, సీసం, అంటిమొనీ లోహాలతో తయారుచేసిన మిశ్రలోహాలు ఇంజనీరింగులో విరివిగా వాడుతారు

పుస్తకాలు అచ్చువేయటానికి ఉపయోగించే "టైపులు"లో తగరం కూడా

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

తర్వాత ప్రాచీనులని నా పాలనకు కనుగొనేటప్పుడు వారికి ఎన్నో రంచు వస్తువులు దొరికాయి. ఈ వస్తువులలోని రంచు తో "మూలిక్యాలు" చాలా ఉంటాయి.

ఇనుము పరిశ్రమ వచ్చినాక రంచు బాత్తిగా వెనుకపడి పోలేదు. పాత్ర వస్తువులూ, నాణాలూ, విగ్రహాలూ, మువ్వలూ, గంటలూ, ఫిరంగులూ చెయ్యటానికి రంచు ఉపయోగపడింది "రంచు మోగినట్టు కనకంబు మ్రోగునా?" అన్నాడుపేమన బాగా ఖంగుమని పలికే రంచాన్ని మనంరంచు కంఠం అంటాం.

నాగరికత పెరిగినకొద్దీ మానవుడు ఎన్నో వేల మిశ్రమ లోహాలయొక్క ఉపయోగాన్నికనిపెట్టాడు. ఈనాడు రంచులో ఎన్నో రకాలు, ప్రత్యేక ప్రయోజనాలుకలవి ఉన్నాయి మూల పదార్థాలలో లేని అనేక గుణాలు మిశ్రమ పదార్థానికి లభించటం జరగుతుంది.

తగరం ఆధారంతో తయారయే మిశ్రలోహాలు యిందులో మంచి ఉదాహరణ తగరం "సెత్తిని"లోహాలలో ఒకటి, రాగితగరంకన్నా అరింతలు గట్టిది. కాని ఈరెంటి కలయికతో ఏర్పడిన రంచు రాగికన్న కూడా కాలు గైదింతలు గట్టిగా వుంటుంది!

సెత్తిని లోహాలతో తయారైన మిశ్రలోహాలు ఒక్కొక్కప్పుడు చాలా గట్టిగా ఉంటాయి తగరమూ, సీసమూ కలిపితే వచ్చే మిశ్రలోహాన్ని "రంజెట్"లాగా వాడతారు. ఒక యంత్రంలో ఒక ఇనపముక్కకి అతికినట్లుగా తిరగకుండా ఉంటుందనుకుందాం. ఆ తిరగకుండా కాకిడుండే యంత్ర భాగం అరిగిపోకుండా ఉండగలదుకనుక ఈ మిశ్రలోహాన్ని కాపుతారు. ఈ మిశ్రలోహాన్ని "బాబిట్" అంటారు, ఇది ఇనపముక్కని స్వేచ్ఛగా తిరగనిస్తుంది.

తగరానికి ఇతర లోహాలను కరచుకుపోనిగుణం ఉన్నది. అందుకే మాట్లుపోసే కార్లు తగరం ఉపయోగిస్తారు తగరం, సీసం, అంటిమొనీ లోహాలతో తయారుచేసిన మిశ్రలోహాలు ఇంజనీరింగులో విరివిగా వాడుతారు

పుస్తకాలు అచ్చువేయటానికి ఉపయోగించే "టైపులు"లో తగరం కూడా

తగరపు రేకును సిగరెట్టు పెట్టెలలో వాడతారు

మనం ఈనాడు అనేక వస్తువులను "డబ్బా"లలో కొంటాం తుడబ్బాలు తెల్లగా ఉంటాయి కళకళా మెరుస్తాయి. ఒకంతట తుప్పుపట్టవు, ఈ డబ్బాలలో ఉంచిన వస్తువులు-ద్రవరూపంలో ఉండేవి, కండెన్స్‌డ్ మిల్కులాటివి సులభంగా చెడవు. ఈ డబ్బాలు (డబ్బీలు) ఇనపరేకుతో చేసినవే

ఏటా ప్రపంచంలో తయారయే రెండు లక్షల టన్నుల తగరంలో దాదాపు సగం ఈ డబ్బాల తోనే ఉపయోగపడుతున్నది ఇనపరేకు పైన పూయటానికి తగరంతో పోటీ చెయ్యగల లోహం మరేదీలేదు. "డబ్బా" సరుకుల పరిశ్రమ అంతకంతకూ హెచ్చుతున్నది కనుక, ఈ పరిశ్రమలో తగరానికి మంచి భవిష్యత్తు ఉన్నది

ఉంటుంది రబ్బరు పరిశ్రమ, పింగాణీ పరిశ్రమ, రంగుల పరిశ్రమ, వివిధ యుద్ధ పరిశ్రమలూ తగరంపైన ఆధారపడి వున్నాయి.

శుద్ధమైనతగరాన్ని అతిసులభన రేకులుగా తయారు చేయవచ్చు ఇటువంటి తగరపు రేకును సిగరెట్టు పెట్టెలలో వాడతారు

మనం ఈనాడు అనేక వస్తువులను "డబ్బా"లలో కొంటాం తుడబ్బాలు తెల్లగా ఉంటాయి కళకళా మెరుస్తాయి. ఒకంతట తుప్పుపట్టవు, ఈ డబ్బాలలో ఉంచిన వస్తువులు-ద్రవరూపంలో ఉండేవి, కండెన్స్‌డ్ మిల్కులాటివి సులభంగా చెడవు. ఈ డబ్బాలు (డబ్బీలు) ఇనపరేకుతో చేసినవే

ఏటా ప్రపంచంలో తయారయే రెండు లక్షల టన్నుల తగరంలో దాదాపు సగం ఈ డబ్బాల తోనే ఉపయోగపడుతున్నది ఇనపరేకు పైన పూయటానికి తగరంతో పోటీ చెయ్యగల లోహం మరేదీలేదు. "డబ్బా" సరుకుల పరిశ్రమ అంతకంతకూ హెచ్చుతున్నది కనుక, ఈ పరిశ్రమలో తగరానికి మంచి భవిష్యత్తు ఉన్నది

ఉంటుంది రబ్బరు పరిశ్రమ, పింగాణీ పరిశ్రమ, రంగుల పరిశ్రమ, వివిధ యుద్ధ పరిశ్రమలూ తగరంపైన ఆధారపడి వున్నాయి.

శుద్ధమైనతగరాన్ని అతిసులభన రేకులుగా తయారు చేయవచ్చు ఇటువంటి తగరపు రేకును సిగరెట్టు పెట్టెలలో వాడతారు

మనం ఈనాడు అనేక వస్తువులను "డబ్బా"లలో కొంటాం తుడబ్బాలు తెల్లగా ఉంటాయి కళకళా మెరుస్తాయి. ఒకంతట తుప్పుపట్టవు, ఈ డబ్బాలలో ఉంచిన వస్తువులు-ద్రవరూపంలో ఉండేవి, కండెన్స్‌డ్ మిల్కులాటివి సులభంగా చెడవు. ఈ డబ్బాలు (డబ్బీలు) ఇనపరేకుతో చేసినవే

ఏటా ప్రపంచంలో తయారయే రెండు లక్షల టన్నుల తగరంలో దాదాపు సగం ఈ డబ్బాల తోనే ఉపయోగపడుతున్నది ఇనపరేకు పైన పూయటానికి తగరంతో పోటీ చెయ్యగల లోహం మరేదీలేదు. "డబ్బా" సరుకుల పరిశ్రమ అంతకంతకూ హెచ్చుతున్నది కనుక, ఈ పరిశ్రమలో తగరానికి మంచి భవిష్యత్తు ఉన్నది

విశ్వ విఖ్యాతి

మన్నాడు—

మాంచి గాఢనిద్రలో వుండగా చక్కని సంగీతం వినిపించింది ఆ సంగీత మాధుర్యానికి నా గాడిద నిద్ర, (మనుషులు దీన్ని తుంభకర్ణుడి నిద్ర అనంటారేమో) దూరంగా పారిపోయింది దోమతెర తీసి చూద్దునుగదా, నాకర్లు ఫలహారం తీసుకుని నిలబడున్నారు పుడకేసిన ఆ సన్నజొన్నలు చూస్తే నా నోరూరింది అవకరంవస్తే పరుగులు దంతకిరాడు గాడిద కాళ్లు పట్టుకున్నాడట ఈ రోజుల్లోనూ, లాభం వుందనుకుంటే 'గాడిదే నా తండ్రి' అని సాగిలబడి మొక్కుతాళ్ళు, కొందరన్నారని నిన్నను గాని" యింతవరకు చూడనోచుకోలేదు. ఈ నాటితో ఆకారకా తీరింది ఇంకా నేను ఫలహారం చెయ్యడం పూర్తిగానే లేదు, నేత్ బర్జూటియా గంపెడు పత్రికలు చంకనబెట్టుకు నొచ్చాడు వచ్చీ రాకడంతోనే, నేనతని 'స్వయంగా' తమ్ముణ్ణో తండ్రినో వినట్టు నాటేసుకుని కాకలించుకున్నాడు. "మాకారా మీపేర ప్రపంచంలోవున్న పత్రికల కన్నింటిలోకీ యెక్కింది. ప్రతి పత్రికలోనూ మొదటి పుట నాదే మీది! టైటాన్ సకుశ్య, చర్చిల్ ఉపన్యాసం అన్నీ లోపలి పేజీల్లోకి నెట్టి, మీ వార్తకే ప్రధానప్రాధాన్యం యిచ్చారు" అన్నాడు

'డెయిలీ మిర్రర్' పత్రిక ఏడు కాలాల పతాక శీర్షిక యిచ్చింది, 'భారత ప్రధానితో మాట్లాడే గాడిద భేటీ!' 'ప్రపంచంలోని అష్టమవింత!!' అంటూ.

'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో నా బొమ్మ, ఫ్రాన్సిస్ (హాలీవుడ్ 'గాడిద' తార) బొమ్మ ప్రక్కప్రక్కనే వేశారు ఆ పత్రిక ఒక సంపాదకీయం కూడా వ్రాసింది.

ఆ సంపాదకీయంలో సారాంశం యిది భారతప్రధాని ఆ మాట్లాడే గాడిదతో మాట్లాడగలేనిది, మన మెట్రో గోల్డ్విన్ మేయర్ (హాలీవుడ్ సినీ సంస్థకి చెందిన యీ ఫ్రాన్సిస్‌తో యెందుకుమాట్లాడకూడదు? అనతి కాలంలో ఫ్రాన్సిస్‌తో భారతప్రధాని భేటీఅగితే బహుశా, లేకుంటే మెత్తం అసియాలోనే మన పేర ప్రతిష్టలు దెబ్బతినిపోతై

ప్రపంచంలోవున్న గాడిదలుకూడా యుద్ధానికి వ్యతిరేకంగా మాట్లాడ్డం ప్రారంభించినై. పశ్చిమ జేళాలకిదొక కొత్త విపత్తు!"

ఫ్రాన్స్‌లోని మితవాద పక్ష పత్రిక 'లామాండే' ఫీచర్లలో కొంత వ్యంగ్యం తొంగి చూచింది

"నెహ్రూగారి గాడిద- పండితుల పక్షం!"

'లామాండే' అంతకంటే గొప్పగా రాస్తుందనినేనూ అనుకోలేదు. మన దేశంలో పత్రికలు దాదాపన్నీ పెద్దపెద్ద అక్షరాలతో నే ప్రకటించినై నా వార్త కొన్ని పత్రికలు కంపారిటీ యాలూ వ్రాశినై పండిట్ జీ ఒక మామూలు గాడిదతో మాట్లాడవలసిన ఖర్మేం వచ్చిందని కొన్ని పత్రికలు వ్యాఖ్యలూ, విమర్శలూ, మరికొన్ని పత్రికలు తిర్జన భర్జనలూ చేసినై.

ఒక్కమాట మట్టుకు నిజం ఇరవై నాల్గుగంటల్లో నా ఖ్యాతి ప్రపంచమంతటా పర్యటించింది, ఎక్కడ చూచినా నన్నుగురించే చర్చ

టెలిగ్రాములు కుప్పతెప్పలు

"ఆ పత్రికలజోలేవుండండి, యిదుగో, యీ టెలిగ్రాములు చూడండి" అంటూ నామీదు టెలిగ్రాముల గుట్టలు పేర్చాడు నేత్ బర్జూటియా అందులో చాలావరకు నాకు ధన్యవాదాలర్పించి వచ్చే నాకపోతే, 'పొంతలభం' కోసం వచ్చినవే కొన్ని వున్నై

"యిది చూడండి యిది కాంచన గంగపర్వత శిఖరారోహణకి సన్నద్ధం అవుతున్న జర్మన్ దళానిది. మీరు మొందటి మెయి అడుగులూ నారితో పాటు వేస్తే నారు చాలా ఆనందిస్తారట మీ మీడేమో బరువులు పెయ్యాం అని హామీ యిస్తున్నారు"

"ఇదుగో, యీ టెలిగ్రామ్ చూడండి ప్రసిద్ధహిందీ చిత్రదర్శకులు అహ్మద్ బ్బాస్ రహేశ్, సైగల్‌లు యిచ్చారు సెలకు పదివేలు జీతం యిస్తారట రానూపోనూ విమానం, హోటలు ఖర్చులు వారివే. మీ ప్రక్కన నటించేందుకు కలినీజుంత్, నర్గీస్‌లతో సంభాషణలు నడుపుతున్నారట మీకు వీళ్ళిద్దరిలో యెవరు యిష్టమో వెంటనే తెలియజేయవలసిందటు న్నాడు.

ఈ వైర్ చూశారా! హిందీ హాస్య నటులు జానీవాకర్, భగవాన్ మీతో కలిసి, బహుహాస్య చిత్రం తయారు చేయాలనుకుంటున్నారు మీపేరే పెద్దక్షరాల్లో వాళ్ళిద్దరి పేర్లు పైన వేస్తారట యిష్టమేనా మీకు?

"యిది 'డిగ్నిటీ' రాయల్ ఇండియన్ సర్కస్' వాళ్ళిచ్చారు మిమ్మల్ని తీసుకుని ఐరోపా పర్యటన చెయ్యాలనుందట వారికి."

అవన్నీ విటూంటే నాకోపం వొచ్చింది చిరాకేసింది. ఆ టెలిగ్రాములు నాగితాలన్నీ తీసి, దూరంగా విసరికొట్టేశా నేత్ బర్జూటియా మహాం మాడుచుకుని, "జనం అంతా యిలాంటి పేర ప్రతిష్టలు రావాలని తహతహలాడి పోతూంటే, మీరిలా చిరాకు పడతారేమిటి? అయ్యా, యింతపేరు నాకు వొచ్చేటే వుండాలి గాని, గాడిదనైనా ఫర్వాలేదు, బురద గుంటలో పాలే పందినైనా ఫర్వాలేదు" అన్నాడు

నేను కోపంపట్టలేక పట్లు మూసా నంతే, పల్లెత్తి మాట్లాడలేదు

"మీకుమల్లిన్ చూడాలని జనం తండోపతండాలుగా వస్తున్నారు. బయటి వరండాలంతా నిండిపోయింది అన్నాడు నేత్

"నేనిప్పు డెవర్నీ కలుసుకోను" అటూ తోక గట్టిగా వూపా, కోపంతో.

"కనీసం ఢిల్లీ మునిసిపల్ కమిటీ చైర్మన్ గారికన్నా అవకాశం యివ్వండి!"

"ఆఁ! వారూ వచ్చారా?"

"ఊఁ, రేపిందటనుకొన్నారు మరి!" అటూ, యిదంతా తానే చేశానన్నట్టు, నన్నుచూచి కన్ను కొట్టాడు బర్జూటియా "ఢిల్లీ మునిసిపల్ కమిటీ వారు మీగౌరవ సన్మానపత్రం కూడా సమర్పించదలచుకున్నారు"

"నా? !" అటూ ఆశ్చర్యం పట్టలేక అరచేశా "ఒక మామూలు గాడిదకా?! ఈ ఢిల్లీ మునిసిపాలిటీకి పిచ్చెత్తలేదుగద!"

"మీరిప్పుడు మామూలు గాడిద అటండీ!" అన్నాడు బర్జూటియా నంతో మంతో వెటకారం చేసుకుని "ఇప్పుడు మీరు సంపూర్ణభారత దేశంలో, విశ్వవిఖ్యాత గార్ధభంగారు!"

"యింత ఖ్యాతి యెందుకొచ్చినట్టు? పొరపాటునో, ప్రమాదపాటునో, నేను ప్రధానిగారింటికి వెళ్లితే, ఆయన ప్రేమగా నా పీపుమీద, నా మీదెక్కి నవారీ చేశారందుకేగా?! ఎవరండీ గాడిదలు? నేనా? మీరా!"

"మీరు 'ఊఁ' అంటే, వెళ్లి పిలుచుకొస్తాను."

"వొద్దొద్దు అయ్యా! నా అర్హత